# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.3.04.2025.

## <u>ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు.</u>

ఈ నెల 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో నిర్వహించు భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్న నేపథ్యంలో ఈ రోజు ది.03.04.2025 న ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి షా ఐ.ఏ.ఎస్., గార్లు ఇతర శాఖల అధికారులతో కలిసి చందర్లపాడు ముప్పాళ్ళ గ్రామంలోని సభా వేదిక, హెలిపాడ్ ప్రదేశం పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... ఈనెల 5వ తేదీన చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, మినిస్టర్లు మరియు వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు ప్రజలు పాల్గొంటారు. ఈ నేపధ్యంలో ముప్పాళ్ళ గ్రామ పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, గ్రామ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

అనంతరం నందిగామ సబ్ డివిజన్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం అయ్యి ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా హెలిపాడ్, సభా స్థలం నందు మరియు పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు మరియు ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి షా ఐ.ఏ.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీ కె. ఎం. మహేశ్వర రాజు ఐ. పి. ఎస్. గారు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ట్రైనీ ఐ. పి. ఎస్. శ్రీ మనీషా గారు, ఏ.డి.సి.పి.లు శ్రీ జి. రామ కృష్ణ గారు, శ్రీ ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్ గారు, నందిగామ ఎ.సి.పి. శ్రీ ఎ. బి. జి. తిలక్ గారు, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

***